# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 30 | నవంబర్ | 2023 | పేజీలు:3








## సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు...
# రంగం సిద్ధం

- నాలుగు నియోజకవర్గాలలో 92 మంది అభ్యర్థులు బరిలో
- మొత్తం సెగ్మెంట్లలో 9,86,536 ఓటర్లు
- జిల్లా వ్యాప్తంగా 1201 పోలింగ్ కేంద్రాలు
- సమస్యాత్మక ప్రాంతాలుగా 173 గుర్తింపు
- 3500 మందితో పోలీసు బలగాలు పటిష్ట బందోబస్తు
- ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలతో చేరుకున్న సిబ్బంది
- ఏలాంటి అవాంఛిత సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా నేత్రాలు



**సూర్యాపేట నవంబర్ 29 మనం ప్రతినిధిః** జిల్లా కేంద్రం నుండి గురువారం జరుగబోయే శాసన సభ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో భద్రపరిచిన పోలింగ్ సామాగ్రితో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ముందస్తుగానే ప్రణాళిక ప్రకారం రూట్ మ్యాప్‌ను తయారు చేసుకుని, దానికి అనుగుణంగానే బస్సులు, ఇతర వాహనాలలో ఎన్నికల సామాగ్రితో సిబ్బంది జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మొత్తం 9,86,536 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే జిల్లాలోని నాలుగు సెగ్మెంట్లలో 1201 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో సమస్యాత్మక ప్రాంతాలుగా 173 గుర్తించినట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. ఈ కేంద్రాలలో 199 మంది సిబ్బందిని నియమించి గట్టి నిఘాతో నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు, అలాంటి కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన **మిగతా 2లో...**

## ఎన్నికలు సజావుగా జరుగుటకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలి

**• నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వ రావు**

**నల్గొండ నవంబర్ 29 (మనం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర శాసనసభ- 2023 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునుటకుగాను జిల్లా లో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ



సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడమైనది అని జిల్లా యస్పి కె.అపూర్వ రావు అన్నారు. పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల ఈ వి యం డిస్ట్రిబ్యుషన్ సెంటర్ నందు కేంద్రం ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ విజయ్ సింగ్ మీనా తో కలిసి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పార మిలటరీ బలగాలకు అవగాహన కార్యక్రమం(బ్రీఫింగ్ సెషన్)ను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు **మిగతా 2లో...**

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్
- ఎస్పీ రాహుల్ హెగ్డే





2లో

## ఎన్నికలకు సర్వం సిద్ధం



2లో

## జిల్లాలో ఎన్నికల నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు

**• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్,అర్.వి.కర్ణన్**

**నల్గొండ- నవంబర్ 29(మనం ప్రతిని ధి)** నేడు జరుగనున్న శాసన సభ సాధారణ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి. కర్ణన్ తెలిపారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ జిల్లాలోని దేవరకొండ,నాగార్జున సాగర్, మిర్యాల గూడ, దేవరకొండ, నల్గొండ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న పనుల గురించి డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరుగనున్న పోలింగ్‌కు డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్‌లలో ఈ.వి.యం.లు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ నిర్వహిస్తున్నట్లు, పోలీస్,సెక్టార్ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సాధారణ ఎన్నికల నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు, ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి ,ఓటర్ లు తమ ఓటు హక్కు



స్వేచ్ఛగా వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉన్నట్లు,5 గురి కి మించి గుమి కూడ వద్దని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరుగుటకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంతం వాతావర ణంలో శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రా లలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని,పలు జాగ్రత్తలు సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు,మద్యం పైన నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని,ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత పై అధికారులకు తెలపాలని అన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలిపారు.కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలికులు విజయ్ సింగ్ మీనా మాట్లాడుతూ నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఎన్నికల బందోబస్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈరోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించి, పోలింగ్ పూర్తయ్యాక సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కు తరలించే వరకు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాల వదిలి వెళ్లరాదని అన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోలింగ్ రోజున ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలింగ్ అధికారికి తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని వారు తెలిపారు.

**శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా యస్.పి**

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకావాలని అన్నారు. శాంతి భద్రతల కి విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5 గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు,మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## మోడల్‌గా తీర్చి దిద్దిన పోలింగ్ కేంద్రాలు




**తిరుమలగిరి నవంబర్ 29 మనం న్యూస్:** నేడు జరుగనున్న పోలీంగ్‌లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మోడల్ పోలింగ్ కేంద్రంగా బెలున్లతో అందంగా అలంకరించారు. మండల పరిధిలోని 40 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఈ కేంద్రాన్ని సుందరంగా అలంకరించడం పలువురిని ఆకర్షించింది.

# సార్వత్రిక పోలీంగ్‌కు...... రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో నిఘా నేత్రాలు, ప్రతి వాహానానికి, సెక్టర్ అధికారులకు కూడా జిపిఎస్ సిస్టం అనుసంధానం చేయడం జరిగింది. జిల్లాలో ఎస్పీ, ఎఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో పాటు మొత్తం 3500 మంది పోలీసు బృంధాల ఏర్పాటుతో పాటు పోలింగ్ కౌంటింగ్ కూడా జిల్లా అంతట పటిష్టమైన చర్యలను తీసుకోవడం జరిగింది. హైదారాబాద్ నుండి ఎన్నికల







విధుల్లో పాల్గోనే సిబ్బందికి పోలీంగ్ అనంతరం జిల్లా పరిధిలోని ఆర్టీసి ప్రయాణం ఉచితం పోటు, హైదారాబాద్‌కు వెళ్లే సిబ్బంది సాధారణ చార్జీలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. పెద్ద బస్సులు 28, చిన్న బస్సులు 28, కార్లు 28, ఆటోలు 190, కాంటెనర్స్ 03 మొత్తం 277 వాహానాలను సిద్ధం చేసి, వివి ఫ్యాడ్లు, ఈవిఎంలను తరలించామని పేర్కొన్నారు. నాలుగు నియోజకవర్గాలలో పిఓ, ఎపిఓ, ఓపిఓ 4804తో పాటు, రిజర్వ్ 903 మంది కలిపి 5772 మంది ఎన్నికల విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు. 2979 బియులు, 1508 సియులు, అలాగే వివి ప్యాడ్స్ 1695 కేటాయించడం జరిగింది. జిల్లాలో అర్హులైన 16739 మంది వికలాంగులకు, 728 ప్రాంతాలలో, 708 వీల్ చైర్లను అందుబాటు, అలాగే 721 మంది వాలేంటీర్లను నియమించి సేవలను అందించనున్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

**తుంగతుర్తి, నవంబర్29(మనం న్యూస్):** గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో ఎన్నికల సిబ్బందికి వారి కేటాయించిన పోలింగ్ ప్రాంతాలు, సిబ్బందిని కేటాయించటాన్ని పరిశీలనకు వచ్చిన సూర్యాపేట కలెక్టర్ వెంకట్రావ్‌కు పూర్తి వివరాలు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సర్వం సిద్ధం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గంలో అనుబంధ జాబితాతో కలపుకొని 255017 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో పురుషులు 127578 మహిళలు 127431 ఇతరులు 8మంది ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో 326 పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షణకు 37మంది రూట్ ఆఫీసర్లు 1304 మంది పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 106 అతి సమస్యత్మాక ప్రాంతాలను గుర్తించామని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు 61మందిని వెబ్ కాస్టింబ్ 161మందిని నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 106 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను 55 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు 61మందిని వెబ్ కాస్టింగ్ 161 మందిని నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎస్ఎస్‌టి 6, ఎంసీసీ 11, విఎస్టీ 3, ఏఈఓ 1టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 59 బస్సులు, 43 ఇతర వాహనాలను సిద్ధం చేసినట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

– పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్

– ఎస్పీ రాహుల్ హెగ్డే



**హుజూర్‌నగర్,నవంబర్29,మనంన్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా నేడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్ర పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. బుధవారం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చన వారి పట్ల మర్యాదగా ప్రవర్తించించాలని పోలింగ్ బూత్‌లలోకి సెల్‌ఫోన్లు అనుమతించరాద న్నారు. 100మీటర్ల లోపు ఏలాంటి వారిని అనుమతించరాదని, భారీకేడ్స్ ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్ళవద్దని, పోలింగ్ కేంద్రాల వద్ద ఏవైన సమస్యలు వస్తే రూట్ అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాల న్నారు. పోలింగ్ మొదలైనప్పుడి నుండి పోలింగ్ కేంద్రాలను ఈవీఎం మిషన్లు తరలించే వరకు రూట్ మొబైల్స్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది, ఎలక్షన్ సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని, సమస్యలు సృష్టించే వారిని పికప్ చేసి అటువంటి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ, డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

– ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

– ఎన్నికల సామాగ్రి ఈవీఎంలతో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

– పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు

**హుజూర్‌నగర్,నవంబర్29,మనంన్యూస్:** నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు హుజూర్ నగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డివో జగదీశ్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని, ఈవీఎంలను పోలింగ్ కేంద్రాల వారిగా పంపిణీ చేసి పోలింగ్ నిర్వహణపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌వో మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా 7మండలాలలో






2,47,592మంది ఓటర్లు ఉండగా 308పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిలో 91సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకై 3ఎస్ఎస్‌టీ, 3ఎఫ్ఎస్‌టీ, 9ఎంసీసీ టీంలు నిరంతరం పర్యవేక్షణ చేయనున్నాయి. 369పీఈవోలు, 369ఏపీవోలు, 738ఓపీవోలు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు, ఇతర వాహానాల ద్వారా ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు.

# శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం...

**-పోలింగ్ కేంద్రాల్లో పూర్తయిన ఏర్పాట్లు**
**-ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు**
**-అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు**

11,12

**చింతపల్లి నవంబర్ 29 (మనం న్యూస్):** శాసనసభ ఎన్నికలకు చింతపల్లి మండలం సిద్ధమైంది. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం కేంద్రంలో 34 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో సంబంధిత శాఖ అధికారులు విధులు నిర్వహించేందుకు 50 మంది ఏపీఒ లు, ఓపీలు 50 విధులు నిర్వహించనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు , కుర్చీలు బల్లలు, తాగునీరు మరుగుదొడ్లు దివ్యాంగుల కోసం రాంపులు చక్రాల కుర్చీలను సమకూర్చారు,. దేవరకొండ నియోజకవర్గంలో పురుషుల ఓటర్లు 1, 27181, మహిళా ఓటర్లు .1, 26421, ఇతరులు .16, మొత్తం ఓటర్ల సంఖ్య.2, 51622. దేవరకొండ నియోజకవర్గంలో ఓటర్లు తమ యొక్క ఓటు హక్కు వినియోగించుకోవడం



కోసం 310 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసి ఐదు నుంచి పది వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు ఎలాంటి ఆవాంఛన్య సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా తగిన చర్యలు తీసుకున్నారు. నేటి సమాజంలో ఓటు హక్కు చాలా ప్రాధాన్యమైంది. పవిత్ర ఓటు హక్కును వినియోగించుకుందుకు అర్హులైన ఓటర్లంతా పోలింగ్ కేంద్రాలకు రావాలని సంబంధిత అధికారులు సూచించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే యువతీ యువతకులంతా సమాజంలో తొలి ఓటు అనుభూతుడు పొందాలని వారి పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించి వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందు



కు తగిన చర్యలు తీసుకున్నామని వారు సూచించారు.

**సూర్యోదానికి ముందే ఎన్నికల నిర్వహణ**

పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ సూర్య దానికి ముందే మొదలు కానుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులు ఈవీఎంలు, వివి ఫ్యాట్లు, ఓటరు గదులను సిద్ధం చేసి ఉదయం 7 ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహింనుంది. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు అందరూ అందించిన ఓటర్ ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని, వారి వెంట మొబైల్ లాప్టాప్ సాంకేతిక పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఏదేమైనాప్పటికీ శాసన సభ ఎన్నికలకు సంబంధించి అధికారుల క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**– జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు**

**నల్గొండ నవంబర్ 29( మనం న్యూస్)** నేడు జరగనున్న శాసనసభ సాధారణ ఎన్నికలలో ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. బుధవారం నల్గొండలో సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసిందని, ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కావాలని కోరారు. ప్రలోభాలకు లొంగకుండా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.రాష్ట్రంలో 35వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని,



7900 పైగా అభ్యర్థులు బరిలో వున్నారని తెలిపారు. 119 నియోజవర్గం లలో మొత్తం 3.21 కోట్ల ఓటర్లు వున్నారని వివరించారు. 750 కోట్లకు పైగా నగదు, విలువైన వస్తువులు, మద్యం పట్టుకున్నారని చెప్పారు.జిల్లాలో 50 కోట్లకు పైగా నగదు, ఇతర విలువైన వస్తువులు పట్టుబడ్డా యని వివరించారు.అభ్యర్థులు ఎవరూ నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలలో అక్రమాలు నిరోధానికి సీ-veegil యాప్‌లో పిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాట మల్లయ్య, మేఖల శ్రీహరి, సింగారపు మల్లయ్య, చింతపల్లి సదాలక్ష్మి, దుబ్బ కొండమ్మ, కట్ట శ్రీనివాస్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయవాడలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు




**నలగొండ నవంబర్ ( మనం న్యూస్):** నేడు జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నల్గొండ పట్టణంలోని బోయవాడలో ఎన్నికల అధికారులు మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. మోడల్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేకంగా రాజ్యాంగ నిర్మాణానికి దోహదపడిన మహనీయుల చిత్రపటాలు జాతీయ నాయకుల చిత్రపటాలతోపాటు వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తూ వైద్య సిబ్బంది తోపాటు విద్యుత్ వెలుగులతో ప్రత్యేక వసతులతో ఏర్పాట్లు చేశారు. ఏర్పాటుచేసిన సాధారణ పోలింగ్ బూతులకు భిన్నంగా ప్రత్యేక వసతులతో కూడిన పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.మోడల్ పోలింగ్ బూతు ఓటర్లు ప్రత్యేకంగా తిలకిస్తున్నారు.

## మానవత్వంతో బాధితుని కుటుంబానికి ఆర్థిక చేయూత





**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రానికి చెందిన ఎదుళ్ళ కృష్ణయ్య-నిర్మలమ్మ దంపతుల కుమారుడు ఎదుళ్ళ రాజు(12)వయసు, గత కొన్ని రోజులుగా రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ అయ్యి ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న నాంపల్లి ఎస్సీ కాలనీ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బాధితునీ గృహానికి చేరుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఏమున్నామంటూ మనోధైర్యం కల్పించారు. అనంతరం అందరూ కలిసి తమవంతుగా మానవత్వంతో రూ.30వేలు కుటుంబానికి అందజేశారు. పలువురు మాట్లాడుతూ...రెక్కాడి తే గానీ,కడుపు నిండనీ నిరుపేద కుటుంబం వారిది.. ఎదుళ్ల రాజు అనే ఆ బాలుడు ఆటలాడుకునే చిన్నతనం వయసులో రెండు కిడ్నీలు చెడిపోవడం బాధాకరమని అన్నారు. ఈ బాధితుని ఆదుకోవడానికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలనీ, చేయాలనుకుంటే ఈ క్రింది నంబర్ ...9441843791 ఫోన్ పే, గూగుల్ పే గాని చేయగలరని కుటుంబ సభ్యులు చేతులెత్తి వేడుకుంటున్నారు. రోజు మనం ఎన్నో రూపాయలు ఖర్చు చేస్తుంటాం.. అలాంటిది ఒక నిండు జీవితాన్ని కాపాడడం కోసం మీ వంతు సాయం చేయాలని మా యొక్క విన్నపం..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నీటి సంఘం మాజీ చైర్మన్



**నకిరేకల్,నవంబర్ 29,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ నీటి సంఘం చైర్మన్ కొల్లు నర్సయ్య మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పోలింగ్‌కు సర్వం సిద్ధం



**తిరుమలగిరి, నవంబర్29(మనం న్యూస్):** నేడు పోలింగ్ నిర్వహణ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. తిరుమలగిరి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటితో కలిపి 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం కేటాయించిన పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతో చేరుకున్నారు. తిరుమలగిరి మండలంలో 32333 మంది ఓటర్లు ఉండగా పురుషులు 16216 మంది, మహిళలు 16117 మంది ఓటర్లు ఓట్లు వేయనున్నారు. ఓటర్లు ఓట్లు వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటు ప్రక్రియ నిర్వహించడానికి 40 పోలింగ్ కేంద్రాల్లో 200మంది పోలింగ్ సిబ్బంది సిద్దంగా ఉన్నారు.

## నేడు అభ్యర్థులకు తీర్పు ఇవ్వనున్న ఓటర్లు



**తిరుమలగిరి, నవంబర్29(మనం న్యూస్):** 2023 అసెంబ్లీ ఎన్నికలలో పోటీలో నిలిచిన అభ్యర్థుల భవిష్యత్తుకు నేడు ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. భవిష్యత్తుకు నేడు ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. తుంగతుర్తి నియోజకవర్గం(ఎస్సీ) ఎన్నికల్లో 14మంది పోఈ ఉన్నప్పటికి ప్రధానంగా కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులే గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రచార రథాలలో ముందున్న ఓటర్లను అంత ఆకట్టుకోలేవు లేకపోయారని రాజకీయ పరిశీలకులు బావిస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ టీఆర్ఎస్ అభ్యర్థుల మద్య హోరాహోరిగా ఉంది. తుంగతుర్తి నియోజకవర్గంలో 255017 మంది ఓటర్లు ఉండగా ఇందులు పురుషులు 127578 మంది మహిళలు 127431 మంది ఇతరులు 8మంది ఉన్నారు. ఇందులో ప్రధానంగా 1లక్ష26వేల యువకుల ఓట్లే ఎక్కువగా ఉండడంతో అభ్యర్థుల భవితవ్యం యువ ఓటర్ల తేల్చానున్నారు. గత 15 రోజుల నుండి గ్రామాలలో మైకులు తమ ప్రచార రథాలతో ప్రచారం నిర్వహించారు.

## జమేలా బహార్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు



**భువనగిరి, నవంబర్ 29 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ప్రఖ్యాత జామేలా బాహర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా బుధవారం సిరా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి కోలన్ ప్రవీణ్ రెడ్డి , అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి మరియు చామల ఉదయ్ చందర్ రెడ్డి లు ఉత్సవ కమిటీ పెద్దలు మొహమ్మద్ మాజహర్ పాషా, అసిఫ్ మొహమ్మద్ సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవన్, అరిఫ్, అక్రమ్, అబ్దుల్లా, ముజకీర్, సమీర్, హబీబ్, అఖిల్, రీజ్వాన్, పల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.